క్లుప్తంగా

మైనర్లు వాహనాలు నడపొద్దు



ఆర్మూర్‌టౌన్: మైనర్లు వాహనాలను నడపొద్దని ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్ సూచించారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన సంతోష్‌గౌడ్ అనారోగ్యానికి గురి కావడంతో వైద్యం కోసం గౌడ అసోసియేషన్ సంఘ సభ్యులు బుధవారం రూ. 78 వేల ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై రజనీకాంత్, రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చలనడుక్కడలో..



వేల్పూర్: పచ్చలనడ్కుడ గ్రామానికి చెందిన నిమ్మల పెద్దన్న అనారోగ్యానికి గురికావడంతో ఎంపీ అర్వింద్ ఫౌండేషన్ తరపున బుధవారం రూ. 50 వేల ఆర్థికసాయాన్ని అందించినట్లు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దురాజిరవి పటేల్ తెలిపారు. నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి



బాల్కొండ: పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ముప్కాల్ ఎంఈవో జక్కుల రవి అన్నారు. బుధవారం ముప్కాల్ మండలం రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను సీజీఆర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యుషన్ సంస్థ ప్రతినిధులు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు పనికి రాని పరికరాలతో తయారు చేసిన వస్తువులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చెట్టుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూజలు చేశారు. కార్యక్రమంలో నగేశ్, శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడికి పంపాలి



బోధన్: బడీడు పిల్లలను తప్పకుండా బడికి పంపాలని బోధన్ ఎంఈవో నాగయ్య సూచించారు. బుధవారం పట్టణంలోని ఆటోనగర్‌లో ఎంఈవో, సీఆర్పీలు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బందితో కలిసి పర్యటించారు. పాఠశాలకు క్రమం తప్పకుండా రాని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి 12 మంది విద్యార్థులను మళ్లీ పాఠశాలలో చేర్పించారు. ఆచన్‌పల్లి పాఠశాల హెచ్‌ఎం భారతి, ఉపాధ్యాయురాలు జ్యోతి, సీఆర్‌పీ బాబు తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్టుల వితరణ

పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కంటి వైద్యుడు నరేశ్ బుధవారం టై, బెల్టులను వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చేతన కుమారి, మాజీ సర్పంచ్ ఇందూర్ సాయన్న, నాయకులు డి శ్రీకాంత్, ఉపాధ్యాయులు మహేందర్, గంగాధర్, ఎస్ అశోక్, రవి, చంద్రకళ, పీడీ గంగాధర్, విక్రమ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

బాల్కొండ: ముప్కాల్ మండల శివారులోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద లయన్స్ క్లబ్ సభ్యులు బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో దినేశ్ పటేల్, చాకు లింగం, కొమ్ముల నర్సయ్య, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

నందిపేట్: మండల కేంద్రంలో గురువారం నుంచి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు హబ్ నిర్వాహకులు తెలిపారు. శనివారం వరకు పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు దశరథ్, చరణ్, దినేశ్, ప్రసాద్ తెలిపారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

- ఇబ్బంది పడుతున్న సిబ్బంది
- సొంత భవనాలు నిర్మించాలని వేడుకోలు



నందిపేట్‌లో అద్దెభవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

నందిపేట్: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరువయ్యాయి. మండలంలో వివిధ గ్రామాల్లో 80 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా కేవలం ఆరు కేంద్రాలకే సొంత భవనాలు ఉన్నాయి. మెజారిటీ అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటికి ప్రభుత్వం నెలకు అద్దె చెల్లిస్తోంది. ప్రభుత్వం అందించే అద్దె తక్కువగా ఉండడంతో గ్రామాల్లో అద్దెకు ఇళ్లు దొరకడం లేదు. సదరు అద్దె డబ్బులు కూడా ఏడాదికి ఒకసారి చెల్లిస్తారు. దీంతో కొన్ని చోట్ల ప్రభుత్వం అందజేసే నిధులు సరిపోక అంగన్‌వాడీ టీచర్లు స్వంతంగా అద్దెను చెల్లిస్తున్నారు. అధికారులు స్పందించి అద్దెను పెంచాలని అంగన్‌వాడీ సిబ్బంది వేడుకుంటున్నారు.

ఒకే గదిలో వంట

చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించే అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె ఇళ్లలో ఇరుకుగా కొనసాగుతున్నాయి. మూత్రశాలలు, మరుగుదొడ్లు, నీటి వసతి వంటి కనీస సౌకర్యాలు ఉండవు. పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలు లేవు. ఒకే గదిలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య బోధించడంతో పాటు అందులోనే వంట చేయడం, సరుకులు పెట్టుకోవడం ఇబ్బందిగా ఉందని ఆయాలు పేర్కొంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ కింద నిధులు మంజూరు చేసింది. కానీ పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. సొంత భవనాలు నిర్మించి సమస్యలను పరిష్కరించాలని టీచర్లు, ఆయాలు కోరుతున్నారు.

ఇరుకు గదులతో ఇబ్బందులు

ప్రభుత్వం ఇస్తున్న అద్దెకు గ్రామాల్లో ఇల్లు దొరకడం లేదు. దొరికినా ఒకే గదిలో సరుకులు పెట్టుకోవడం, వంట చేయడం ఇబ్బంది అవుతోంది. ప్రభుత్వం భవనాలకు అద్దె పెంచి ప్రతినెల బిల్లులు ఇస్తే బాగుంటుంది.

– సౌమ్య, అంగన్‌వాడీ టీచర్, నందిపేట్

నీటి వసతి లేక..

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడం ఇబ్బందిగా ఉంది. మూత్రశాలలు, నీటి వసతి లేక తరచూ ఇల్లు మారుతున్నాం. ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలి.

– మమత అంగన్‌వాడీ టీచర్, నందిపేట్

రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



రైతు బజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

ఆర్మూర్: పట్టణానికి చెందిన రైతులు, ప్రజలు రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని అంగడి బజార్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.28 లక్షలతో కూరగాయల అమ్మకానికి నిర్మించిన రెండు బ్లాక్‌లతో కూడిన రైతు బజార్ నిర్మాణం ప్రారంభ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్‌దేవ్ లావణ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి రైతు బజార్‌ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. చైర్‌పర్సన్ లావణ్యశ్రీనివాస్ దంపతులు, వైస్ చైర్మన్ షేక్ మున్ను ఎమ్మెల్యేను సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్లు, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, సర్వ స మాజ్ అధ్యక్షుడు సుమన్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన రైతు బజార్ ప్రారంభ కార్యక్రమంలో వేదికపై మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్‌దేవ్ లావణ్య భర్త అయ్యప్ప శ్రీనివాస్‌ను సైతం కూర్చోబెట్టడంతో బీజేపీ నాయకులు సుంకరి రంగన్న అభ్యంతరం తెలిపారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా స్థానిక నాయకులు ఇరు వర్గాలను శాంతింపజేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



ఆర్మూర్‌టౌన్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సీజీఆర్ ప్రతినిధులు అనుదీప్, జ్ఞానేశ్వర్ అన్నారు. పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రతి పాఠశాల, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు, కంపోస్టు పిట్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు గోదావరి, గంగానర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

దాతల సహాయం అభినందనీయం



బోధన్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం దాతలు అందించిన సహాయం అభినందనీయమని బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్ అన్నారు. సాలూర మండలంలోని హున్సా మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల స్కూల్ యూనిఫాం కోసం క్లాత్‌ను హెచ్‌డీఎఫ్‌సీ ఇన్సూరెన్స్ నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ రంజిత్, రెంజల్ మండలం సాటాపూర్ మాజీ సర్పంచ్ ఎకార్ పాషా సౌండ్‌సిస్టం అందించారు. గ్రామ యూత్ ప్రెసిడెంట్ అరుణ్ పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల ఆవరణలో దాతలను గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రుక్మిణి, గ్రామ పెద్దలు వీరప్ప, నారాయణ, హనుమంతు, నాని, శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'హామీలు అమలు చేస్తే రాజీనామా చేస్తా'



మాట్లాడుతున్న నాగధర్‌రెడ్డి

వేల్పూర్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలు పూర్తిస్థాయిలో ఏ ఒక్క గ్రామంలో అమలైనట్లు నిరూపించినా ముక్కు నేలకు రాసి, రాజకీయాల నుంచి తప్పుకుంటామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జైడి నాగధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు సామ మహిపాల్, సుంకరికృష్ణ, బబ్బూరు ప్రతాప్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి మండల కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి స్వగ్రామమైన కొత్తపల్లిలో అమలైనట్లు నిరూపించాలని సవాలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిలదీసిన వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.

బోధన్‌లో ధ్వజా ఆవిష్కరణ



బోధన్‌టౌన్: అయోధ్య రామమందిరంలో బాలరామున్ని ప్రతిష్టించి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా పట్టణంలోని తట్టి కోట్ కాలనీలో భజరంగ్ దళ్, విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో కాషాయ జెండా ధ్వజం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బాలయోగి పిట్ల కృష్ణ మహరాజ్, మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, మాసిని వినోద్, పసులోటి గోసికిషన్, ప్రవీణ్ మహరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఆజాంగంజ్‌లోగల ఉన్న ఆలయంలో పురాతన రామలక్ష్మణుల విగ్రహాలకు కాలనీ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



బోధన్: పట్టణ కేంద్రంలోని రాకాసీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాల చంద్రంను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇటీవల డీఈవో అశోక్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల ఆవరణలో అవార్డు గ్రహీత హెచ్‌ఎంను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణ, సుధాకర్ రెడ్డి, రాచప్ప, జ్యోతి, కళ్యాణి, వెంకట్ పాల్గొన్నారు.

తులసీ పట్వారికి..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌కు చెందిన సామాజిక సేవకుడు పట్వారి తులసిని రాంనగర్ రామాలయ కమిటీ సభ్యులు బుధవారం ఘనగా సన్మానించారు. ఇటీవల ఖమ్మంలో జాతీయ పుడమి రత్న విశిష్టసేవా అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కుల లింగం, గౌరవ అధ్యక్షులు గంగమోహన్, గుద్దేటి రమేశ్, ఆనంద్ నర్సయ్య, లింబాగిరి స్వామి, పోహర్ శేఖర్, గోనె సుదర్శన్, సుద్దాల శ్రీను, కోటగిరి గంగాధర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

క్యాలెండర్ ఆవిష్కరణ

వేల్పూర్: పడగల్ ఉన్నత పాఠశాలలో నూతన క్యాలెండర్‌ను పీఆర్టీయూ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోడ దేవానందం, సీవీ నర్సింహారావు, రాంచందర్, పెంట జలంధర్, కాంతయ్య, విజయ్‌కుమార్, రాంచందర్, రాకేశ్ పాల్గొన్నారు.

ఆక్యుప్రెషర్ చికిత్సా శిబిరం ప్రారంభం



బోధన్: సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన ఆక్యుప్రెషర్, మాగ్నెటిక్ వైబ్రేషన్ చికిత్సా శిబిరాన్ని సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ బుధవారం ప్రారంభించారు. బస్వంతరావు పటేల్, ఇల్తెపు శంకర్, సరిడె సాయిలు, భుయ్యాణ్, సురేశ్ పటేల్, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

రుద్రూర్: సీపీఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ ప్రజలను కోరారు. మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 25 నుంచి 28 వరకు మహాసభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, భీమయ్య, నరేశ్, ప్రవీణ్, సాదిఖ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎడపల్లి: మండలంలోని మంగల్‌పాడ్‌లో ఇటీవల మృతి చెందిన ముత్యం కుటుంబ సభ్యులను, జాన్కంపేట్‌లో బండారి లక్ష్మణ్ కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. నాయకులు కందగట్ల రామచందర్, కోల ఇంద్రకరణ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్ మాజీ సర్పంచ్ వేంపల్లి కిషన్‌గౌడ్, కమ్మర్‌పల్లికి చెందిన కొడ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వీరి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. నాయకులు నర్సయ్య, రవి, నిమ్మ రాజేంద్రప్రసాద్, బుచ్చిమల్లయ్య, రేవతి గంగాధర్, రఫీ ఉన్నారు.

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థులు విశ్వం అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు పెర్కిట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ గుజరాతి ప్రకాశ్ బుధవారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని, ఫిబ్రవరి 2న నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లిల్లిపుట్ పాఠశాల విద్యార్థిని..

పెర్కిట్: మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాలకు చెందిన శ్రీనిత అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ రామకృష్ణ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 14 మంది విద్యార్థులను కరస్పాండెంట్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నలంద హైస్కూల్ విద్యార్థి..

మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థి మహోన్నత్ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఉపాధ్యాయులు రాజశ్రీ, నిఖిత పాల్గొన్నారు.

దొన్కల్‌లో..



మోర్తాడ్: మండలంలోని దొన్కల్‌లో సరస్వతి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికై నట్లు కరస్పాండెంట్ పి నగేశ్ తెలిపారు. హెచ్‌ఎం లత, ఉపాధ్యాయురాలు లావణ్య విద్యార్థులను అభినందించారు.

రెండో రోజూ అదే తీరు

- జాబితాల్లో పేర్లు లేకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి
- నిరసనలు, నిలదీతల మధ్య కొనసాగిన గ్రామసభలు



మాక్లూర్: గుంజ్లి సభలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్‌రెడ్డి



డొంకేశ్వర్: నికాల్‌పూర్‌లో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి



కోటగిరిలో గ్రామస్తులను సముదాయిస్తున్న ఎస్సై సందీప్



బోధన్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

సాక్షి నెట్‌వర్క్: నాలుగు పథకాల కోసం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలు రెండో రోజైన బుధవారం నిరసనలు, నిలదీతలు, బహిష్కరణల మధ్య కొనసాగాయి. పలు చోట్ల ప్రశాంతంగా జరిగాయి. ఇందిరమ్మ ఇళ్ల, రేషన్‌కార్డుల్లో పేర్లు రాని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో పేర్లు రాని వారి నుంచి అధికారులు మళ్లీ దరఖాస్తులు స్వీకరించారు. కోటగిరిలో గ్రామ సభలో అధికారులు గ్రామస్తుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వచ్చింది. రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాని వారు అధికారులను నిలదీశారు. సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఎస్సై సందీప్ వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. రుద్రూర్ మండలంలోని సులేమాన్‌నగర్‌లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా జాబితాల్లో అనర్హుల పేర్లు ఎలా వచ్చాయని అధికారులను నిలదీశారు. గ్రామస్తులు, అధికారుల మధ్య వాగ్వాదం జరుగుతున్న విషయం తెలుసుకున్న ఎస్సై సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సభకు చేరుకుని సమస్యను తెలుసుకున్నారు. మోర్తాడ్ మండలంలోని వడ్యాట్‌లో గ్రామసభ నిర్వహించగా అర్ధాంతరంగా ముగిసిపోయింది. నందిపేట మండలంలో వెల్మల్, బజార్ కొత్తూర్, వన్నెల్ కే, సిద్దాపూర్, మాయాపూర్, అయిలాపూర్, తల్వేద, లక్కంపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభలు గందరగోళంగా అధికారుల నిలదీతల మధ్య కొనసాగాయి. బజార్‌కొత్తూర్‌లో గ్రామ సభను బహిష్కరించారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌లో గ్రామసభ రసాభాసగా సాగింది. అధికారులు పథకాల అర్హుల జాబితా చదవగానే అనర్హులకు పథకాలు వర్తించేలా సర్వే చేశారని బీఆర్‌ఎస్ నాయకులు మండిపడ్డారు. దీంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వేల్పూర్ మండలం కుకునూర్‌లో తమకు పంట రుణమాఫీ రాలేదని రైతులు అధికారులను ప్రశ్నించారు. మాక్లూర్ మండలంలోని గుంజ్లిలో నిర్వహించిన సభలో అడిషనల్ కలెక్టర్ అంకిత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అర్హులకు రేషన్‌కార్డులు అందుతాయని అన్నారు.



వేల్పూర్: కుకునూర్‌లో పంట రుణమాఫీ రాలేదని ప్రశ్నిస్తున్న రైతులు



నందిపేట: బజార్‌కొత్తూర్‌లో సభను బహిష్కరిస్తున్న గ్రామస్తులు



మోర్తాడ్: వడ్యాట్‌లో..

మంత్రి తుమ్మలను కలిసిన విండో చైర్మన్



ఎడపల్లి: మండలంలోని జాన్కంపేట సహకార సంఘం చైర్మన్ మిద్దె నరేందర్ బుధవారం సహకార, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎరువుల గోదాం నిర్మాణానికి నిధులు కేటాయించాలని, గ్రామంలో డీసీసీబీ బ్యాంక్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	గేమ్ ఛేంజర్ (తెలుగు) - 12.00, 3.20, 6.40, పుష్ప-2 (తెలుగు)-10.00
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	డాకు మహారాజు (తెలుగు) - 10.10, 1.15, 4.20, 7.25, 10.30
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం -11.00, 1.45,4.30,7.25, 10.20
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్ - 1.10,7.35 10.35 డాకు మహారాజు (తెలుగు) - 4.30
స్క్రీన్-3	డాకుమహారాజు (తెలుగు) - 11.00, 7.35, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం - 10.10, 1.10, 4.10, 7.10, 10.10
స్క్రీన్-2	డాకు మహారాజు (తెలుగు) - 10.20, 1.25, 7.35, 10.40 ఎమర్జెన్సీ (హిందీ) - 4.30
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్ (తెలుగు) - 12.00, 3.20, 6.40 ఎమర్జెన్సీ (హిందీ) - 10.00
స్క్రీన్ -4	ఎమర్జెన్సీ (హిందీ) - 12.00 ఆజాద్ (హిందీ) - 3.05, 10.15 పుష్ప-02 (తెలుగు) - 6.10
లలితామహల్	గేమ్ ఛేంజర్ (తెలుగు)
దేవి	డాకు మహారాజు (తెలుగు)
నటరాజ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,609	వెండి(కిలో)	95,800
22 క్యారెట్స్	75,295		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800